
దూరంగా ఇంజన్ కూత వినిపిస్తోంది. షంటింగ్‌కి కాబోలు - ఇంజన్ ఒకటే ఐదో నెంబరు ప్లాట్‌ఫారమ్‌పై వెళుతోంది. ప్లాట్‌ఫారమ్ సందడిగా ఉంది. మైక్‌లో ఏదో రైలు తాలుకు డిపార్చర్ ప్రకటన వినవస్తోంది. తిరుపతి రైల్వే స్టేషన్ యాత్రికులతో కిట కిటలాడుతూ ఉంది.

"ఎక్స్‌క్యూజ్‌మీ... కొంచెం జరిగి కూర్చుంటారా" అన్న అభ్యర్ధన విని సీతాపతి అప్రయత్నంగా తాను కూర్చున్న సిమెంట్ చప్టాపై కొద్దిగా పక్కకు జరిగాడు. ముగ్గురు పిల్లలు, బోలెడంత లగేజితో ఉన్న లావుపాటి మహిళ తన పరివారం మొత్తంతో ఆ సిమెంట్ చప్టాపై సెటిలయ్యింది. గంట తేడాలో వరుసగా మూడు ట్రైన్లు బయల్దేరే సాయంకాల సమయమవడంతో స్టేషన్లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల పైనా కూర్చునేందుకు సీటు కూడా దొరకడం లేదు.

"తిరుమల ఎక్స్‌ప్రెస్ ఎస్ - 5 కంపార్ట్‌మెంటు ఎక్కడొస్తుందండి?" ఏదో ఆలోచిస్తున్న



# వేణు కూడా ఒక రుచే

సీతాపతి లావుపాటి పిన్నిగారి ప్రశ్న విని ఇహలోకానికి వచ్చి, చప్పున – "తెలియదండీ" అన్నాడు. ఆమె వెంటనే అటుగా వెళ్తున్న ఒక పోర్టర్‌ని కేకేసి విషయం తెలుసుకొంటోంది.

సీతాపతి జేబులో అరగంట ముందు తీసిన ప్లాట్‌ఫారమ్ టికెట్ ఉంది. నిజానికతను ఏ ట్రైన్‌లోనూ ఎక్కడికీ బయల్దేరడం లేదు. ఆఫీసు నుంచి నడుచుకుంటూ చిన్నగా రైల్వేస్టేషన్‌కి వచ్చాడు. రాత్రి తొమ్మిదిన్నరలోపు ఇల్లు చేరే ఉద్దేశం లేదతనికి.

ఇంటి విషయం తలచుకోగానే సీతాపతికి మళ్లీ చికాకు మొదలయ్యింది. "ఇంజనీరింగ్ రెండో సంవత్సరం వెలగబెడుతున్న కొడుకు దిలీప్ సెలవులకు ఫ్రెండ్స్‌తో కలిసి జాలీగా గోవా ట్రిప్‌కి వెళ్లిరావాలట. మూడు వేలు కావాలని వారం నుంచి ఒకటే పోరు. ఎమ్‌సీయే చదువుతున్న అమ్మాయి భావనకు బర్త్‌డే గిఫ్ట్‌గా 'జోడీ నెం. దస్'లో హీరోయిన్ వేసుకున్న కరిష్మా బ్రాండ్ చుడీదార్ కావాలిట. దాని విలువ డిస్కౌంట్ పోను 'పద్దెనిమిది వందలని' తలచుకోగానే సీతాపతి గుండె గుభేలుమంది. భార్యామణి ఇంటికి తీసుకురమ్మని ఇచ్చిన సరకుల జాబితా జేబులో ఉంది. నెలాఖరు కాబట్టి సీతాపతి జేబులో పెద్దగా డబ్బులు లేవు. జేబులో ఉన్న మూడు వందలతో ఇంటికి సరుకులు తీసుకెళ్తే, మెకానిక్ దగ్గర రిపేరుకి ఇచ్చిన స్కూటర్‌ని విడిపించుకొని తీసుకెళ్లలేదు.

'ఇంటికన్నా స్టేషన్ బెంచీలే పదిలం' అనుకుంటూ సీతాపతి జేబులో చేయిపెట్టి సిగరెట్ పేకెట్ తీసేంతలో 'ఏంటి మాస్టారూ, ఎందాకా ప్రయాణం?' అన్న పలకరింపు వినిపించింది.

పరిచయమైన ఆ స్వరాన్ని గుర్తుకు తెచ్చుకొనేందుకు సీతాపతి ప్రయత్నించేంతలోనే భుజానికి వేలాడుతున్న లెదర్ బేగ్, నల్లటి వాకర్ జీన్స్‌లోకి తెల్లటి ఫుల్‌షర్ట్ టక్ చేసుకొని హుందాగా మెరుస్తున్న వేణు కనిపించాడు.

సీతాపతి మందహాసం చేసి ఏదో గొణిగేంతలో 'సంక్రాంతి సెలవులు కదా మాస్టారూ, పిల్లల్ని వాళ్ల తాతయ్య వాళ్లింట్లో దిగబెట్టేందుకు విజయవాడ వెళ్తున్నాను. రిజర్వేషన్ ఉంది లెండి' అన్నాడు వేణు. పది, పన్నెండు సంవత్సరాల పిల్లలిద్దరూ వేణు వెనుక ఒద్దికగా నిలుచున్నారు.

వేణు మామగారు విజయవాడలో 'సేల్స్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పెద్ద ఆఫీసర్'. 'అదృష్టవంతుడు. గాడ్‌ఫాదర్‌లా వెనుక మామగారి అండ ఉంది. అన్ని కష్టసుఖాల్లో ఆదుకుంటాడు' అనుకున్నాడు సీతాపతి. ఎప్పుడూ చలాకీగా, స్మార్ట్‌గా ఉండే వేణు ఆఫీసులో అందరితో తల్లో నాలుకలా కలిసి మెలిసి ఉంటాడు.

'వేణూ... చిన్నమాట' అని సీతాపతి అతణ్ణి కాస్త పక్కకు తీసుకువెళ్లాడు. 'నైదర్ బి ఏ బారో

**రాచపూటి రమేష్**

యర్ నార్ ఎ లెండర్' అన్నది సీతాపతి పాలసీ. 'అప్పులు చేయడం' అతనికి ఇష్టం ఉండదు. కానీ ఇప్పుడు అతనా సిద్ధాంతాన్ని మార్చుకోక తప్పడం లేదు.

'దానికింత ఆలోచనెందుకు మాస్టారూ? అని వేణు జేబులోంచి మూడు వందరూపాయల నోట్లు తీసి సీతాపతికిచ్చాడు. అతని వద్ద సెలవు తీసుకుని వేణు, పిల్లలు ట్రైన్‌లోకి వెళ్లి కూర్చున్నారు. పదినిమిషాల తరువాత ఆ రైలు కదిలి వెళ్లిపోయింది.

షంటింగ్ ముగించుకొని దూరంగా వస్తున్న ఇంజన్‌ని చూస్తూ అనుకున్నాడు సీతాపతి "వేణు లాంటి కొందరు మనుషులు ఇంజన్ లాంటి వారు. వారి వెనుక ఎప్పుడూ బోగీల్లాంటి మనుషులుంటారు. తన లాంటి వాళ్ళు కేవలం బోగీల్లాంటి వారు. ఫాలోయర్సే కానీ లీడర్ కాలేరు".

* * *

మెకానిక్ షెడ్లో రిపేరైన స్కూటర్‌ని రెండు వందలా ముప్పై రూపాయలు కట్టి విడిపించుకొని సీతాపతి భార్య తెమ్మన్న సరుకులతో బాటు ఇల్లు చేరేసరికి అక్కడ అతను ఊహించిన 'యుద్ధ వాతావరణమేమీ' కనిపించలేదు. లైబ్రరీలా ప్రశాంతంగా ఉంది ఇల్లు. అభిశృత్ ఇంకా ఇంటికే చేరినట్లు లేదు. భావన గదిలో చదువుకుంటూ ఉంది. 'తుఫాను ముందు ప్రశాంతత కాబోలు' అనుకుంటూ బాత్‌రూమ్‌లోకి దూరాడు సీతాపతి.

సీతాపతి స్నానం ముగించుకొని వచ్చేసరికి అతని భార్య జానకి కంచంలో అన్నం వడ్డించి ఉంది. 'పొగలుకక్కే అన్నం, మామిడికాయ పప్పు, వడియాలు' చూసేసరికి సీతాపతికి ఎక్కడ లేని ఆకలి ముంచుకొచ్చింది. ఆవురావురుమని భోంచేయసాగాడు.

"ఇంతసేపు ఎక్కడున్నారండీ... విశ్వనాథ్, సరోజ, వాళ్ల పిల్లలూ వచ్చారు. మీ కోసం ఇంతసేపూ ఎదురుచూసి, ట్రైన్‌కి టైమైపోతోందని ఇందాకే వెళ్లారు. నిన్నంతా తిరుమలలో ఉన్నారట. దర్శనం చేసుకొని, ఈ రోజు తిరుచానూరు అవీ చూసుకొని ఐదింటికి మనింటికి వచ్చారు" అంది జానకి కూర వడ్డిస్తూ.

విశ్వనాథ్ జానకి పెదనాన్న కొడుకు. సింగపూర్‌లో పెద్ద మల్టీనేషనల్ కంపెనీలో పని చేస్తున్నాడు. జీతం నెలకు రూపాయల్లో మూడు లక్షల దాకా ఉంటుందేమో. 'చాలా అదృష్టవంతుడు' అని సీతాపతి ఎప్పుడూ అనుకుంటూ ఉంటాడు.

'ఆఫీసులో చాలా పని ఉండిపోయింది. నాలుగు రోజుల్లో ఇన్‌స్పెక్షన్ ఒకటి తగలడింది కదా' నోటికి వచ్చిన అబద్ధం ఆడాడు సీతాపతి.

"అనుకోకుండా తిరుమలకు వచ్చారట. లీవు లేదు, వెంటనే వెళ్లిపోవాలి అన్నారు. హైదరాబాద్‌లో వాళ్ల చెల్లెలింట్లో ఒకరోజుండి విశ్వనాథ్ వాళ్లు అక్కడే ఫ్లైటెక్కుతారట. 'వెళ్తూ వెళ్తూ అన్నయ్య నా చేతిలో ఐదువేలు పెట్టి పిల్లలకేమన్నా కొను' అన్నాడు. ఎంతవద్దన్నా వినలేదు' అంది జానకి.

సీతాపతికి విషయం బోధపడింది. విశ్వనాథ్ వాళ్లు అటు వెళ్లగానే పిల్లలిద్దరూ ఆ డబ్బు చెరిసగం పంచుకొని ఉంటారు. అందుకే ఇంటిలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉంది.

'నాకొక మైసూర్‌పాక్' ఇవ్వు అడిగాడు

ప్రపంచంలోని 86 శాతం కొత్తిమీర ఇటలీలోని ఒక లోయ నుంచి వస్తుంది.




సీతాపతి చారు వడ్డించుకుంటూ.

"అదేం కుదరదు. డాక్టరు మిమ్మల్ని స్వీట్స్ పూర్తిగా అవాయిడ్ చేయమన్నారు కదా. చిన్నపిల్లల్లా అంత మోజెందుకు స్వీట్స్‌పైన?" చిరుకోపంతో అంది జానకి.

యాభైఏళ్లు నిండకుండానే సీతాపతికి షుగర్, బీపీ సంక్రమించాయి. డాక్టరు స్వీట్లు, పంచదార మానమనడంతో బాటు 'టెన్షన్లు పెట్టుకోవద్దని' సలహా ఇచ్చాడు. రోజూ ఆఫీసులో ఏదో హడావిడి, ఇంట్లో సమస్యల గురించి ఆలోచిస్తూ స్ట్రెస్‌ని తప్పించుకోలేకుండా ఉన్నాడు సీతాపతి. ఆ టెన్షన్ల కొద్దీ సిగరెట్లు ఎక్కువగా ఊదేస్తున్నాడు... జానకి ఎంత కేకలేస్తున్నా.

గ్లాసు నిండా కాకరకాయ రసం తెచ్చి టేబిల్‌పై పెట్టింది జానకి. వంటిల్లు సర్దడంలో మునిగిపోయింది.

సీతాపతికి చిన్నప్పటి నుంచీ 'చేదన్నా, కాకరకాయలన్నా అలర్జీ'. కాకరకాయరసాన్ని కొద్దిగా తాగి, మిగిలినది వాష్ బేసిన్లోకి వంపాడు జానకి చూడకుండా. గదిలోకి వెళ్లి లైటు కాంతి పడకుండా తలుపు వేసుకొని పడుకున్నాడు.

* * *

"ఎవరికోసం ఎదురుచూడకుండా, క్షణకాలం ఆగకుండా పరిగెత్తడమే కదా కాల లక్షణం"

సీతాపతి జీవితంలో మరో రెండు నెలలు ఈసురోమంటూ గడిచిపోయాయి. ఆఫీసులో పక్క సీటు గుమస్తా నెలరోజుల పాటు సిక్‌లీవ్ పెట్టడంతో ఆ పని భారమంతా పాపం సీతాపతే మోయవలసి వచ్చింది. 'సెలవులన్నా, పర్మిషన్లన్నా ఇంతెత్తున లేచే పనిరాక్షసుడు ఆఫీసరుగా దాపురించాడు'. ఆఫీసులోని టెన్షన్లతో రోజూ ఒకటిన్నర పాకెట్ల సిగరెట్లు ఊదేయసాగాడతను.

భార్య ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా నెలకు

నాలుగువేలు సంపాదిస్తున్నా, సీతాపతికే మాత్రం వెసులుబాటుగా లేదు.

"హౌసింగ్ లోను తాలూకు నెలసరి వాయిదాలు, అభిశృత్‌కి ఇంజనీరింగ్‌లో చేరగానే కొనిచ్చిన దున్నపోతు లాంటి వాహనపు బాకీ కంతులు, ఇంటా బయటా ఖర్చులు" అతణ్ణి ఊపిరి తీసుకోనివ్వడం లేదు. 'పండుగ అడ్వాన్స్, జీపీఎఫ్ లోన్, పర్సనల్ లోన్' వంటివెన్ని తీసుకున్నా అతని అవసరాలకు సరిపోవడం లేదు. సీతాపతి ఆలోచనలకు అంతులేకుండా ఉంది. "స్ట్రెస్ ఈజ్ టేకింగ్ ఇట్స్ టోల్" అనుకున్నాడు సీతాపతి.

ఆఫీసులో సరదాగా 'తలకోన' పిక్నిక్ వేసారు. పిక్నిక్‌లో ఆటలపోటీలు, పాటల పోటీలూ కూడా అరేంజ్ చేసారు. నాలుగేళ్ల నుంచి కారమ్స్‌లో ఆ ఆఫీస్‌లో ఛాంపియన్ సీతాపతే. డబుల్స్‌లో కూడా సీతాపతి, నాగేశ్వరరావుల జట్టే వరుసగా ఫైనల్స్ నెగ్గుతోంది. అయితే సీతాపతి ఆధిక్యాన్ని దెబ్బ తియ్యాలని కసితీరా ప్రాక్టీస్ చేస్తున్నారు 'ఉమేష్, వరాహరావుల' ద్వయం. పదిరోజుల్నుంచీ ఆఫీస్‌లో 'ఏ జట్టు ఫైనల్లో గెలుస్తుందా?' అని స్టాఫంతా పందేలు కాచుకుంటూ ఉన్నారు.

'కేరింతలు, తుళ్లింతలు, జోకులు, రాగాలాపనల' మధ్య రెండు బస్సుల్లో తలకోనకు బయలుదేరారు ఆఫీస్ సభ్యులు. దారిపొడుగునా ఉల్లాసం, ఉత్సాహం వెల్లివిరిసాయి. తాత్కాలికంగా తన సమస్యలనన్నిటినీ మరచిపోయి అందరితో కలిసి ఎంజాయ్ చేయగలిగాడు సీతాపతి. అడంగు చేరగానే ఎవరికి వారు జట్లుగా చేరిపోయి, 'పిచ్చాపాటి జోకులతో కాలక్షేపం చేయసాగారు. ఒక చిన్న వేన్లో ఆసరికే అక్కడికి చేరుకున్న వంటవాళ్ల బృందం ఒక షామియానా వేసి, జోరుగా వంట యత్నాల్లో ఉన్నారు. 'టిఫినీలు, కాఫీలు' పూర్తయ్యాక ఆటల పోటీల అనౌన్స్‌మెంట్ వినిపించింది. 'కారమ్స్, చెస్, నెట్‌బాల్, షటిల్ వంటి ఆటలు పురుషులకు, కోకో, కేరమ్స్, రన్నింగ్ రేస్ వంటి ఆటలు మహిళలకూ' ఏర్పాటు చేసారు. ఎక్కడి వాళ్లక్కడ గేమ్స్‌లో మునిగిపోయారు. మిగిలిన ఆటలన్నీ పూర్తయ్యేసరికి 'సీతాపతీ, ఉమేష్'ల మధ్య కేరమ్స్‌లో ఫైనల్స్ పోటీ 'నువ్వా నేనా?' అన్నట్లు సాగుతూ ఉంది. స్టాఫంతా రెండు జట్లుగా విడిపోయి ఇద్దర్నీ ఎంకరేజ్ చేయసాగారు. రెండు గేమ్సు చెరొకరు గెలిచారు. ఉత్కంఠతో సాగిన ఫైనల్లో సీతాపతినే విజయం వరించింది. అతని ఆనందానికవధులు లేవు. తరువాత జరిగిన డబుల్స్ పోటీల్లో కూడా 'సీతాపతి, నాగేశ్వరరావు'ల జట్టే ట్రోఫీని కైవసం చేసుకుంది.

షడ్రుచులతో భోజనం చేసి, కిళ్లీలు దట్టించి గంటసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత పాటల పోటీలు ప్రారంభమయ్యాయి. సీతాపతి మళ్లీ విజృంభించాడు. కేరమ్స్‌లో దక్కిన విజయాలతో అతడి ఆత్మవిశ్వాసం రెట్టింపయింది. సీతాపతి పాడిన 'అహో, ఆంధ్రభోజా' అన్న పాటకు సింగింగ్ కాంపిటీషన్లో రెండవ బహుమతి లభించింది. సీతాపతి ఆనందానికంతు

వారం రోజుల ట్రైనింగ్‌కి మీ ఆఫీస్ వారు మీ పేరు రికమెండ్ చేసారు. రేపట్నుంచే ట్రైనింగ్. తప్పకరావాలి... ఓ శాల్తీకి ఫోన్ వచ్చింది.

దానికి ఆ శాల్తీ ప్రశ్నించింది వెంటనే- ఇంతకీ ట్రైనింగ్ సమయంలో ఏం పెడతారు? విజిటేరియనా, నాన్ విజిటేరియనా?

లేదు. అతని పేరు అందరి నోట్లో నానుతోంది.

ఆటలు పూర్తయ్యాక అక్కడే ఉన్న శివాలయంలో దర్శనం చేసుకొని బయల్దేరాలనుకున్నారు ఆఫీసు సిబ్బంది. అంతలో అటెండరు చలమయ్య మోసుకొచ్చాడు పిడుగు లాంటి వార్త. క్రితం రోజు రాత్రి "ఎవరో వేటగాడి తుపాకీ గుండు దెబ్బ తగిలి గాయపడిన ఒక అడవి పంది గుడి ప్రాంగణంలోకి ప్రవేశించి మృతి చెందడంతో" శుద్ధి చేసేంతవరకూ గుడి తలుపులు తెరవరట. ప్రసిద్ధి చెందిన శివాలయాన్ని దర్శించలేకపోయినందుకు అందరూ నిరాశలో మునిగిపోయారు. నిట్టూర్పులు విడుస్తూ ఉన్న చోటే నిస్సత్తువగా కూలిపోయారు.

ఇంతలో వేణు ఉషారుగా పరుగెత్తుకొని వచ్చాడు. "సమీపంలోనే ఒక సుందరజలపాతం, దాని పక్కనే రమణీయమైన ప్రకృతి నడుమ మరో చిన్న ఆంజనేయస్వామి దేవాలయం" ఉన్నాయట. 'టేకు, మామిడి, పనస చెట్ల నడుమ ఉన్న ఆ గుడిని దర్శించడం మహా భాగ్యం' అన్నాడు ఆనందంగా. సీతాపతిలాంటి వాళ్లు కొందరు బద్ధకంగా కూర్చుండిపోయారు. కొందరు మాత్రం వేణుతోబాటు గుడిని చూడడానికి నడిచారు. గంటసేపు విరామం తరువాత తిరుగు ప్రయాణం మొదలయింది.

* * *

షుగర్ తగ్గడానికి డాక్టర్ సలహాపై మార్నింగ్ వాక్‌కి వెళ్తున్నాడు సీతాపతి. వీధి చివర్లోనే అతనికి ఎదురయ్యాడు పక్కింటి రాజారావు. సేల్స్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తాడాయన. రాజారావు పక్కనే సఫారీ సూట్‌లో ఉన్న మరో బట్టతల మనిషి ఉన్నాడు. సీతాపతి చూస్తూండగానే రాజారావు వద్ద సెలవు తీసుకొని వేగంగా వెళ్లిపోయాడతను.

"ఏమిటి సార్, వాకింగ్‌కి వెళ్లొస్తున్నారా? ఎవరతను వేగంగా వెళ్లేది?" అన్నాడు సీతాపతి పలకరింపుగా.

"వాకింగా, నా బొందా? వాడొక త్రాష్టుడు. హైదరాబాద్‌లో మా డిపార్ట్‌మెంట్లోనే పని చేస్తాడు. పొద్దున్నే ఐదువందలు అప్పుకావాలని దాపురించాడు. చేతిలో డబ్బులేక ఏటీఎమ్‌లో డ్రా చేసి ఇచ్చి పంపించాను. వాడి అల్లుడు మీ ఆఫీస్‌లోనే అనుకుంటాను... వేణునో ఏదో అతని పేరు. పక్క వీధిలోనే ఉంటాడట" అన్నాడు రాజారావు కోపంగా.

ఫిల్మ్ వీడియో ఎడిటింగ్, ఆడియో రికార్డింగ్‌లో పూర్తిస్థాయి శిక్షణ
డ్రీమ్ సింక్ స్టూడియో
dream sync
# 246, 2వ ఫ్లోర్, ఫేజ్ II, కమలాపురి కాలని, పెట్రోల్ బంక్ ప్రక్క లేన్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్.
© 040-65590559, 99495 50004, 94404 25990
★ Avid Express ProHD & Pro-Tools లో శిక్షణ
★ పూర్తి ప్రాక్టికల్ బేస్డ్ ట్రైనింగ్
★ పూర్తి స్థాయి అత్యాధునికమైన ల్యాబ్ సౌకర్యం
★ Promo Cutting - Live Projects పై శిక్షణ

"వేణు మామగారా? అతను మంచి ఆస్తి పరుడు, బాగా ఆదాయం ఉన్నవాడూ అని విన్నాను. అతనికి డబ్బవసరపడడమా? విచిత్రంగా ఉందే" అన్నాడు సీతాపతి.

"రేసులూ, పేకాట పిచ్చి ఉన్నవాళ్లకు ఎంత డబ్బు చాలుతుందటయ్యా... అల్లుడి దగ్గర అప్పు తీసుకొని ఎగ్గొట్టకుండా ఉంటే చాలు".

సీతాపతి ఆశ్చర్యపోయాడు "ఐతే వేణుకు తాను అనుకున్న గాడ్‌ఫాదర్ ఎవరూ లేరన్న మాట. అతని భార్య కూడా ఎంప్లాయీ కాదే మోనే! అయితే ఖర్చుల దాటికతనెలా తట్టుకుంటున్నట్లు?" ఆలోచిస్తూ సిగిరెట్ వెలిగించాడు సీతాపతి.

* * *

కేరమ్స్‌లో, పాటల పోటీలో షీల్డులూ, బహుమతులూ గెలుచుకున్న ఆనందం సీతాపతికెంతో కాలం నిలవలేదు. ఒక ముఖ్యమైన నివేదికను పంపడంలో ఆలస్యం చేసాడని ఆఫీసరు నలుగురి ముందూ సీతాపతిని ముక్క చీవాట్లు పెట్టాడు. తలకొట్టేసినట్లైందతనికి. పక్కసీట్లోని ఉద్యోగి లీవులోంచి తిరిగి డ్యూటీలో జాయినవకపోవడంతో తనకీ అదనపు బాధ్యతలు దాపురించాయి. రోజురోజుకీ బీపీ పెరిగిపోతోంది సీతాపతికి.

సర్కార్ వారి టైము ముగిసి గంటైంది. సీతాపతి పని ముగించుకొని, ఫైళ్లు బీరువాలో సర్ది తాళం పెట్టి, ఆఫీసు బయటకు నడిచాడు. సన్నగా వర్షం పడుతోంది. సిగిరెట్ వెలిగించి దమ్ములాగుతూ బస్టాపులో నిలుచున్నాడు సీతాపతి.


"పెట్రోల్ ఖర్చులకు బోలెడు డబ్బు తగలెయ్యడమెందుకని వారం రోజులునుంచి స్కూటరు తేవడం లేదు. పావుగంట గడచినా బస్సు వచ్చే సూచనలు కనబడడం లేదు. బస్‌స్టాప్ పక్కనే బత్తాయిలు గంపలో పెట్టుకొని అమ్ముతున్న ముసలవ్వ వైపు చూసాడు సీతాపతి. ఆమె ఒడిలో ఒక నాలుగేళ్ల పిల్లవాడున్నాడు. సన్నగా జల్లు పడుతున్నా ఆ పిల్లవాణ్ణి ఒడిలో ఉంచుకునే ఆమె 'ఎవరైనా పండ్లు కొంటారేమో' అని ఆత్రుతతో ఎదురుచూస్తోంది.

సీతాపతి ఆమె వైపు నడిచి, అరడజను బత్తాయిలు బేరం చేసి కొన్నాడు. "నా మనవడు బాబూ... వాళ్ల అమ్మా, నాన్నా ఇద్దరూ కూలీకి వెళ్తారు. ఇంటి దగ్గర చూసేందుకెవరూ లేరు. నాతో తీసుకొస్తున్నా" అంది పిల్లవాణ్ణి చూపిస్తూ. సీతాపతి బాధగా నిట్టూర్చాడు. "ఆ వయసులో ఆ ముసలావిడ పడే టెన్షన్ కన్నా తన బాధలు ఎక్కువా?"

పక్కనే బైక్ ఆగడంతో ఉలిక్కిపడ్డాడు సీతాపతి. "ఏమిటి మాస్టారూ వర్షంలో తడుస్తూ నిలబడ్డారు? బండి తేలేదా? ఎక్కండి... ఇంటి దగ్గర దింపేస్తా. నేనటేగా వెళ్లేది" చిరునవ్వుతో అంటున్నాడు వేణు. అప్రయత్నంగా బైక్ వెనుక సీట్లో కూర్చున్నాడు సీతాపతి వర్షాన్ని తిట్టుకుంటూ.

వేణు తన ఇంటి ముందు బైక్‌నాపి "రెండు క్షణాలు లోనికి రండి మాస్టారూ, కాఫీ తాగి వెళ్దురు" అన్నాడు. మొదటిసారి సీతాపతి వేణు ఇంట్లోకి నడిచాడు. ఇల్లంతా ఎక్కడి వస్తువులక్కడ నీట్‌గా సర్ది ఉంది. వేణు భార్య రాధ ఒక చీర మీద దీక్షగా ఫాబ్రిక్ పెయింటింగ్ చేస్తోంది. వేణు పిల్లలిద్దరూ నేల మీద కూర్చుని చదరంగం ఆడుకుంటున్నారు. ఇంట్లో టీవీ, ఖరీదైన ఫర్నీచర్ లేకపోయినా, అందరూ తృప్తితో, ఆనందంగా ఉండడం గమనించాడు సీతాపతి.

రాధ అందించిన కమ్మని కాఫీ తాగుతూ, ఉండబట్టలేక అడిగేసాడు సీతాపతి. "ఏంటి




వేణూ నువ్వెప్పుడూ ముఖంలో చిరునవ్వు చెరగనీయవు? నీకు ప్రాబ్లమ్స్, టెన్షన్లూ ఏమీ లేవా?"

వేణు చిరునవ్వు నవ్వాడు. "ప్రాబ్లమ్స్ లేనిదెవరికి మాస్టారూ? మీకు చెప్పేంతటి వాణ్ణి కాను గానీ, మనిషికి సంతృప్తిని మించిన వరం లేదని నా అభిప్రాయం. 'కంటెంట్‌మెంట్ ఈజ్ ఎ బ్యూటీఫుల్ వర్డ్'. కోరికల వెనకాల పరిగెట్టే ఏ మనిషికీ మనశ్శాంతి ఉండదు. తృప్తి చెందడం నేర్చుకోవాలి. 'వర్షం పడుతూ ఉంటే దాన్ని తిట్టుకొనేవారు కొందరైతే, వానలో తడవడాన్ని కూడా ఎంజాయ్ చేసేవారు మరికొందరు. 'అంతా మన మంచికే' అని అనుకొనే వారిని ఏ టెన్షనూ బాధించదని నా అభిప్రాయం. ప్రయత్నం చేయడమే గానీ ఫలితాన్ని ఆశించడం భగవద్గీత సారాంశానికి వ్యతిరేకం కదా! బహుశా ఇదే నా చిరునవ్వుకి కారణమేమో" అన్నాడు.

సీతాపతికి పిక్నిక్‌లో సంఘటన గుర్తొచ్చింది. "అందరూ శివాలయాన్ని చూడలేక పోయామని నిట్టూరుస్తూంటే, వేణు మాత్రం అందుబాటులో ఉన్న ప్రకృతి దృశ్యాలను, చిన్న గుడినీ చూసి సంబరపడడం".

"థాంక్స్ వేణూ" అని బయటకు నడిచాడు సీతాపతి. సన్నటి వర్షంలో తడవడం ఇబ్బందిగా అనిపించడం లేదతనికి ఇప్పుడు. వేణు లాగా "సుఖదుఃఖాలను సమంగా స్వీకరించి, సానుకూలధోరణిలో జీవితాన్ని గడిపేవారి మొహంలో చిరునవ్వు ఎప్పుడూ ఎందుకు తాండవిస్తూంటుందో అర్థమయిందతనికి.

ఉగాది పండగ రోజు "ఉగాది పచ్చడిలోకి బెల్లమూ, మామిడి ముక్కలతో బాటు వేపాకుని కూడా ఎక్కువగా వేయమని అంటున్న సీతాపతిని చూసి అతని భార్య ఆశ్చర్యపోయింది. 'చేదు కూడా ఒక మంచి రుచే' అన్న పరమార్థం సీతాపతికిన్నాళ్లకు బోధపడిందని ఆమెకింకా తెలిసినట్లు లేదు. ●